www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 20 సెప్టెంబర్ 2025

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



కొబ్బరి ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలను ప్రభుత్వం ఏర్పాటుచేయాలని అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు కోరారు. శాసనసభలో శుక్రవారం ఆయన మాట్లాడుతా కొబ్బరి ధర ప్రస్తుతం ఎక్కువ రేటు ఉన్నప్పటికీ అది నిలకడ కాదన్నారు. కేవలం వరి, ఆక్వా పంటల పైనే ఆధారపడి జీవిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. అనంతరం అమలాపురంలో ట్రాఫిక్ సమస్యపై డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణను ఆయన చాంబర్లో కలిసి ఎంఎల్ఎ ఆనందరావు వివరించారు. ట్రాఫిక్ సమస్య నియంత్రణకు ఇప్పటికే రెండు వంతెనలు నిర్మించడం జరిగిందని, ఇంకా 6 వంతెనలు నిర్మించవలసిన అవసరం ఉందన్నారు. వెంటనే బ్రిడ్జిల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ఎంఎల్ఎ ఆనందరావు కోరారు.

బియ్యం ధరలకు రెక్కలు

- మిల్లర్ల దగ్గర పేరుకుపోయిన నిల్వలు
- డిమాండ్ లేకున్నా ధర పెంపు
- క్వింటాకు రూ.600 పెంపు
- రిటైల్ మార్కెట్‌లో తగ్గిన అమ్మకాలు



ప్రజాశక్తి - రాజోలు

బియ్యం ధరలకు రెక్కలు వచ్చాయి. ఆగస్టు మొదటి వారం నుంచి క్వింటాల్‌కు ఒక్క నెలలో ఏకంగా రూ.600 ధర పెరిగింది. ధాన్యం దొరకడం లేదని రైస్ మిల్లర్లు, బ్రాండెడ్ బియ్యం అమ్మే వ్యాపారులు సాకుగా చెబుతున్నారు. అయితే బియ్యం ధరలు కావాలనే పెంచుతున్నారని విమర్శలు వస్తున్నాయి. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేని విధంగా రైస్‌మిల్లర్లు, ట్రేడర్లు ఇష్టానుసారం ధరలు పెంచేసి ప్రజల అవసరాన్ని అవకాశంగా మలుచుకుంటున్నారు. రిటైల్ మార్కెట్‌లో డిమాండ్ లేనప్పటికీ మిల్లర్లు బియ్యం ధరలు పెంచడంపై చిల్లర వర్తకులతో పాటు వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. వాస్తవానికి సన్న బియ్యం పండించే కర్నూలు, నెల్లూరు, బాపట్ల, ఇంకా పలుప్రాంతాల్లో ఈ ఏడాది దిగుబడి పెరిగింది. దీంతో సన్నబియ్యం ధరలు దిగివచ్చాయి. మొన్నటి వరకూ స్వర్ణ రకం బియ్యం ధర క్వింటాలుకు రూ.3800 ఉండగా ఇప్పుడు రూ.400 పెంచారు. సోనా బియ్యం రూ.4800 నుంచి రూ.5400 వరకూ పెరిగింది. హెచ్ఎంటీ రకం బియ్యం క్వింటాలుకు రూ.5500 నుంచి రూ.6000 వరకూ చేరింది. పిఎల్ రకం క్విం టాలు రూ.4000 ఉండగా, ఇప్పుడు రూ.4500 చేరింది. జిల్లాలో బియ్యం వినియోగం తగ్గినప్పటికీ, ధరలు పెరగడంపై టోకు వర్తకులు, చిల్లర వర్తకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

-నిల్వలున్నా ధర పెంపు..!

వాస్తవానికి మిల్లర్ల వద్ద 5, 6 నెలలకు సరిపడా బియ్యం నిల్వలు ఉన్నప్పటికీ ధరలు పెంచడంపై టోకు వర్తకులతోపాటు రిటైల్ వర్తకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. రిటైల్ దుకాణాల్లో టన్నులకొద్దీ బియ్యం ఉంచినప్పటికీ అమ్మకాలు అంతంతమాత్రం గానే ఉంటున్నాయని వ్యాపారులు వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో మిల్లర్లు బియ్యం ధరలు పెంచడం సమం జసం కాదని రిటైల్ వర్తకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఒకవైపు రైస్ మిల్లులకు కొత్త ధాన్యం రావడంతో మరపట్టడం ప్రారంభించారు. నిల్వ ఉన్న పాత బియ్యా న్ని ధర పెంచి అమ్ముతున్నారని వర్తకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బ్రాండ్‌తో సంబంధం లేకుండా కేజీ నుంచి 25 కేజీల వరకూ ప్యాకింగ్ ఉన్న ప్రతి బ్రాండ్‌కు 5 శాతం జిఎస్‌టి విధించింది. దీంతో వ్యాపారులు కొత్త ఎత్తుగడతో పన్నుకు ఎగనామం పెడుతున్నారు. బియ్యం బస్తాను 25, 50 కేజీలు ప్యాకింగ్ చేసేవారు. తరువాత 5, 10, 25 కేజీలుగా ప్యాకింగ్‌లు చేస్తూ విక్రయించేవారు. 5 శాతం పన్ను నుంచి తప్పించుకోడానికి కొంతకాలంగా 26 కేజీలు, 30 కేజీల ప్యాకింగ్‌లు చేస్తున్నారు. 25 కేజీలు ప్యాకింగ్ దాటితే పన్ను లేదు. ఒకవైపు పన్ను ఎగ్గొడుతున్నా బియ్యం ధరలు మాత్రం తగ్గించ కపోవడం గమనార్హం. వీటిపై అధికారులు దృష్టి పెట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

రేషన్ బియ్యంకు డిమాండ్.. తగ్గిన వినియోగం..!

వినియోగదారులు రేషన్ బియ్యాన్ని అధికంగా వాడుతున్నారు. గతంలో కోటా బియ్యాన్ని అమ్ముకుని, రేషన్ లబ్ధిదారులు సన్న బియ్యం కొనుగోలు చేసేవారు. రేషన్ బియ్యం అక్రమ అమ్మకాలపై ప్రభుత్వం నిఘా పెంచడంతో ఎగుమతులు తగ్గాయి. దీంతో కోటా బియ్యం అమ్ముకోలేక కొందరు, సన్న బియ్యం కొనుగోలు చేయలేక మరికొందరు వాటినే వినియోగిస్తున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో బియ్యం వినియోగం గణనీయంగా తగ్గింది. 30శాతం పైబడిన కుటుంబాలలో సాయంత్రం అల్పా హారం వైపు మొగ్గు చూపడంతో బియ్యం కొనుగోళు తగ్గాయి. ఇద్దరు పెద్దలు, ఇద్దరు పిల్లలున్న కుటుం బాల్లో నెలకు సుమారు 10 కిలోల బియ్యం వాడుతున్నట్లు అంచనా. దీంతో రిటైల్ మార్కెట్‌లో బియ్యం అమ్మకాలు పడిపోయాయి. అయినప్పటికీ మిల్లర్లు నష్టాల పేరుతో బియ్యం హెూల్‌సేల్ ధరలు పెంచడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. చౌక డిపోల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయా లని వినియోగదారులు కోరుతున్నారు. చౌకదుకాణాల్లో శుద్ధిచేసిన ఫోర్టిఫైడ్ బియ్యం ఇస్తున్నప్పటికీ సన్న బియ్యానికి అలవాటు పడిన వినియోగదారులు కోటా బియ్యాన్ని అమ్మి, సన్న బియ్యం కొనుగోలు చేస్తున్నారు. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ బియ్యాన్ని రొయ్యలు, చేపల చెరువులకు, పశువులకు దాణాగా వేస్తున్నారు. పశువులకు పెట్టే తవుడు ధర కిలో రూ.28 ఉండగా, రేషన్ బియ్యం కిలో రూ.18 ధరకు లభిస్తున్నాయి. చౌకగా రావడంతో మర పట్టించి లేదా ఉడికించి పశువులకు, రొయ్యలకు, చేపలకు దాణాగా వినియో గిస్తున్నారు. మొత్తంగా జిల్లాలో గత ఆరునెలల వ్యవధిలో బియ్యం అమ్మకాలు నాలుగింట ఒకవంతు తగ్గాయని రిటైల్ వర్తకులు చెబుతున్నారు. తాజాగా ధర పెరగడంతో అమ్మకాలు మరింత క్షీణించాయి

పిఆర్‌సి కమిషన్ వెంటనే నియమించాలి



ముమ్మిడివరంలో మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను దృష్టిలో ఉంచుకుని వెంటనే పిఆర్‌సి కమిషన్ ను నియమించి వేతనాలు పెంపు చేయాలని సిఐటియు నాయకుడు నిమ్మకాయల వెంకటేష్ డిమాండ్ చేశారు. నగర పంచాయతీ కార్యాలయం వద్ద రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అనుబంధ సంస్థ సిఐటియు పిలుపు మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయాల ఎదుట నిమ్మకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో కార్మికులు విధులు బహిష్కరించి ధర్నా చేపట్టారు. ఈ ధర్నా నుద్దేశించి వెంకటేష్ మాట్లాడు తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరంకుశ విధానాలతో నిత్యం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంపు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే 12వ పిఆర్‌సి కమిషన్‌ను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంతే కాకుండా మున్సిపల్ కార్మికులందరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని, ప్రమాద బీమా సౌకర్యాన్ని పెంపు చేయాలని, కార్మికుల పిల్లలకు విద్యా రుణాలు మంజూరు చేయాలని, పని గంటలు తగ్గించాలని, వారాంతపు శెలవులు మంజూరు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ జిఒ విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఈ ధర్నాలో కాకి రాంబాబు, పలివెల ప్రసాద్, బుంగ లక్ష్మణ, దొండపాటి సతీష్, నిమ్మకాయల మహాలక్ష్మి, మాణిక్యం, గంగ, బొమ్మి రమణ పలువురు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా లేఖర్ల పెన్‌డౌన్

సబ్ రిజిస్ట్రార్ కు వినతి పత్రం అందజేసిన లేఖర్లు

ప్రజాశక్తి - అమలాపురం

దస్తావేజు లేఖర్లు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పెన్‌డౌన్ నిర్వహించారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ శ్రీలక్ష్మికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ప్రైమ్ 2.0లో రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో క్రయ, విక్రయ దారుల డేటా సబ్ మీట్‌లో ఒటిపిల్లో వస్తున్న ఇబందులను తెలిపారు. ఆన్లైన్ సబ్ మీట్‌లో ఒటిపితో సంబంధం లేకుండా మాన్యువల్‌గా చేసుకునే వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆధార్ ఒటిపిలు రాక క్రయ,విక్రయ దారులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద పలువురు లేఖర్లు మాట్లాడారు. కార్యక్రమంలో దస్తావేజు లేఖర్ల సంఘ గౌరవ అధ్యక్షులుగా గుంటు ఫణిప్రసాద్, ప్రెసిడెంట్ జిన్నూరి సురేష్, వెణుతురుపల్లి సుబ్బు, పందిరి హరి, గుమ్మళ్ళ నరేష్, దుర్గేష్, దస్తావేజు లేఖర్ల కన్వీ



అమలాపురంలో సబ్‌రిజిస్ట్రార్‌కు లేఖర్ల వినతిపత్రం

నర్ మట్టపర్తి రాము, కడలి సత్యనారాయణ, సిహెచ్.వెంకటరామయ్య, వీరవల్లి పాలెం భూషణం, బొర్రా వెంకటేశ్వర రావు, యల్లమిల్లి బుజ్జి, పథ్వి శ్రీవు, సిరిపల్లె మూర్తి, గుప్పి,సుబ్బయ్య, కె.మహేష్, చిన్ని, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం:** కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చిన లోప భూష్టమైన 2.0 నూతన రిజిస్ట్రేషన్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ముమ్మిడివరం దస్తావేజ లేఖర్ల సంఘం డిమాండ్ చేసింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట శుక్రవారం దస్తావేజ్ లేఖర్ల సంఘం పెన్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో మంత్రిపగడ వెంకట కృష్ణారావు, తృవటపల్లి వెంకటేశ్వరావు, అయినాపురపు గోపాలకృష్ణ, తాడాల వీరభద్రరావు, యల్లాప్రగఢ జగన్నాధరావు, మంత్రిపగడ కృష్ణారావు, సలాది చిట్టిబాబు, నార్ని రామలింగ వర ప్రసాద్, పాలగుమ్మి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో లేఖర్ల నిరసన


రొయ్యల సాగులో తెగుళ్ల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

రొయ్యల సాగుల్లో తెగుళ్ల వ్యాప్తి నిర్మూలనకు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించార. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలో సుమారు 70 వేల ఎకరాల్లో తెగు ళు సోకి రొయ్యల పంట దెబ్బన్నదని వార్తలపై ఆయన స్పందించారు. రొయ్యల సాగులో తెగుళ్ల వ్యాప్తికి గల కారణాలను తెలుసుకునేందుకుగాను కాకినాడ స్టేట్ ఇన్స్టిట్యూ ట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్, అదనపు సంచాలకులు ఎస్.అంజలి, మత్స్యశాఖ అధికారులతో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రొయ్యల తెగుళ్ల నివారణ కొరకు ల్యాబ్లను బలోపేతం చేయడం, రొయ్యల సాగు పట్ల అనుభవం గల శాస్త్రజ్ఞులను సలహాలను పరిగణనలో తీసు కోవడానికి మత్స్యశాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. త్వరితగతిన చర్యలు తీసు కుంటూ రొయ్యల సాగులో నష్టాలను అధిగమించేందుకు లేదా తగ్గించేందుకు గల అవకాశాలపై అధ్యయనం చేయాలని అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి పివి.శ్రీనివాస రావు, సహాయ సంచాలకులు వర్ధన్, సైంటిస్టులు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్




కెఎస్ఎన్.రాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎంఎల్ఎ రాపాక తదితరులు

ఘనంగా వైసిపి నేత కెఎస్ఎన్ పుట్టినరోజు

ప్రజాశక్తి - రాజోలు

రాజోలు నియోజకవర్గ సీనియర్ వైసిపి నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త కెఎస్ఎన్.రాజు పుట్టినరోజు వేడుకలు వైసిపి అభిమానులు, కార్యకర్తల ఆధ్వర్యంలో శుక్రవారం మలికిపురంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కెఎస్ఎన్.రాజు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. రాజోలు మాజీ ఎంఎల్ఎ రాపాక వరప్రసాద్ మా ట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజాసేవలో మమేకమ వుతున్న వైసిపి నేత కెఎస్ఎన్.రాజు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి మంచి పేరు తెచ్చుకోవాలని కొనియాడారు. అనంతరం కెఎస్ఎన్.రాజను పలువురు నాయకులు పూల మాలలు, దుశ్శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభా కాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చంటి రాజు, కంచర్ల శేఖర్, నాయ కులు పార్టీలకు అతీతంగా పుట్టినరోజు వేడుకలో పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణపై నిరసన

పాల్గొన్న వైసిపి శ్రేణులు



కామనగరువు మెడికల్ కాలేజీ వద్ద వైసిపి నాయకుల నిరసన

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయాలని ఉద్దేశంతో ప్రణాళికలు సిద్ధం చేయడం పట్ల వైసిపి నిరసన తెలిపింది. శుక్రవారం అమలాపురం మండలం కామనగరువు-సమనస గ్రామంలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ వద్ద వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. నేతలు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పేదలకు అందుబాటులో ఉండేలా ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీను తీసుకుని వస్తే ఈ కూటమి ప్రభుత్వం కుట్రతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి విధానంలో ప్రయివేటు పరంచేయడం దారుణమన్నారు. దీని వల్ల సామాన్యులకు వైద్యం, పేద, సామాన, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతాయని నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, చింతా అనురాద, వంగా గీత, తోట నరసింహం, దాడిశెట్టి రాజా, విప్పర్తి వేణుగోపాల్, నియోజకవర్గాల కో-ఆర్డినేటర్లు పినిపే శ్రీకాంత్ ,గొల్లపల్లి సూర్యారావు, పిల్లి సూర్య ప్రకాష్, నాయకులు పొన్నాడ సతీష్, పితాని బాలకష్ణ,పాముల రాజేశ్వరి దేవి, గన్నవరపు శ్రీనివాసరావు, చెల్లుబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** రాజోలు నియోజకవర్గం వైసిపి శ్రేణులు మామిడికుదురు నుంచి చలో అమలాపురం కామనగరువు మెడికల్ కాలేజీకి ర్యాలీని మాజీ మంత్రి గొల్లపల్లి జండా ఊపి ప్రారంభించారు. ఆయన నాయకత్వంలో సుమారు 200 మోటార్ బైకులు, 20 కార్లతో భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి విభాగం అధికార ప్రతినిధి తాడి సహదేవ్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి కటకంశెట్టి ఆదిత్య, నియోజకవర్గం యువజన అధ్యక్షులు గుర్రం జాషువాల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, 4 మండలాల పార్టీ అధ్యక్షులు, 60 గ్రామశాఖల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు కమిటీ సభ్యులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు ప్రయివేటీకరణకు నిరసనగా పి.గన్నవరం కో - ర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 'చలో మెడికల్ కాలేజీ' అమలాపురం కార్యక్రమానికి అయినవిల్లి మండలం నుండి వైసిపి శ్రేణులు ర్యాలీగా తరలివెళ్లి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాల్గు మండల పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి శ్రీనివాసరావు, విత్తనాల ఇంద్రశేఖర్, ఎన్నాబత్తుల ఆనంద్, కొమ్ముల రాము, రాష్ట్రస్థాయి నాయకులు, ఎంపిపిలు, జడ్‌పి టిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, వివిధ అనుబంధ కమిటీ అధ్యక్షు, చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మామిడికుదురు నుంచి చలో అమలాపురం వైసిపి ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న వైసిపి నాయకులు, కార్యకర్తలు



అయినవిల్లి నుంచి వైసిపి శ్రేణులు చలో అమలాపురం ర్యాలీ



విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

మోడరన్‌లో 700 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణం లోని మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో మోడరన్ ఎన్ఎస్ఎస్ యూనిట్ల సౌజన్యంతో కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 700 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 52 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్లు అందజేశారు. 25 మంది విద్యార్థులను మెరుగైన వైద్యం కోసం కిరణ్ కంటి ఆసుపత్రి మెయిన్ బ్రాంచ్ కు రిఫర్ చేశారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జివి.రావు మాట్లాడుతూ కంటి సంబంధిత ఇబ్బందులను నిర్లక్ష్యం చేయవద్దని విద్యార్థులకు హితవు పలికారు. సామాజిక సేవలో కిరణ్ కంటి ఆసుపత్రి యాజమాన్యం పలువురికి ఆదర్శమ న్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు జి మాణిక్యం, ఎ.శ్రీనివాస్. ఎన్.సుధాకర్, బి.మల్లికార్జునరావు, మోడరన్ విద్యాసంస్థల సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేస్తున్న గుడ్‌సీడ్ ఫౌండేషన్

పేద విద్యార్థినికి 'గుడ్‌సీడ్' రూ.30 వేల సాయం

ప్రజాశక్తి - అమలాపురం

పేద విద్యార్థిని చదువు కొనసాగించేందుకు అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు గుడ్‌సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి ఊర పేటకు చెందిన ఆర్థిక స్తోమత లేని పేద విద్యార్థిని గంటి జానకి గోడి గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ బైపిసి గ్రూపు చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించింది.జానకి బి ఎస్ సి ఫిషరీస్ కోర్సు చదివేందుకు ఆసక్తి కనపరిచింది. ఫిషరీస్ కోర్సు ప్రయివేటు కళాశాల్లో చదవాలంటే రూ.1.60 లక్షల ఫీజు చెల్లించాలి. విద్యార్థిని తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆర్థిక స్తోమత లేని విద్యార్థిని జానకికి తనకు ఇష్టమైన బిఎస్‌సి ఫిషరీస్ కోర్సును చదివించేందుకు రమణారావు ముందుకు వచ్చారు. నాలుగు సంవత్సరాలు బిఎస్‌సి ఫిషరీస్ కోర్సు చదివేందుకు జానకికి ఇప్పటికే రెండు సంవత్సరాల కోర్సు చదివేందుకు రమణారావు ఆర్థిక సాయం అందించారు. మూడో సంవత్సరం ఫీజుగా రూ.30 వేల సాయం చేశారు. అమలాపురం లోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో విద్యార్థిని జానకికి రూ.30 వేల చెక్కును గుడ్ ఫౌండేషన్ సభ్యులు పందిరి సుబ్బరాజు, గంటా లక్ష్మీ ప్రసాద్, నేరేడుమిల్లి శ్రీను, మణికంఠ,విప్పర్తి రమేష్, దాసు తదితరులు అంద జేశారు. చదువుకునేందుకుఆర్థిక సాయం అందజేసిన రమణారావుకు ఈ సందర్భంగా జానకి ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సబ్ జైల్‌ను జిల్లా న్యాయ సేవా సెక్రటరీ పరిశీలన

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణంలోని సబ్ జైలును జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ ఎన్.శ్రీలక్ష్మి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమెరిమాండ్ ఖైదీలకు అందుతున్న ఆహార పదార్థాలు, తాగునీరు గురించి అడిగి తెలుసుకున్నారు. రిమాండ్ లో ఉన్న వారికి న్యాయవాదిని పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయ సహాయం అందిస్తామన్నారు. కార్యక్రమ ంలో జిల్లా సబ్ జైళ్ల అధికారి ఎల్.రంగస్వామి, సబ్ జైలు సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వరరావు, న్యాయవాది పివిఎస్.జానకి, లోక్ అదాలత్ సిబ్బంది సుభాషిణి, పేరా లీగల్ వాలంటీర్ ఎం.జ్యోత్స్న దేవి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన విఆర్‌ఎల నిరసన



ఆలమూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట విఆర్‌ఎల ధర్నా



అమలాపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్‌ఎల ధర్నా

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్ర విఆర్‌ఎల సంఘం పిలుపుమేరకు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విఆర్‌ఎలు నిరసన శుక్రవారం రెండోరోజూకొనసాగింది. అనంతరం వారు తహశీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. **అమలాపురం రూరల్ :** విఆర్‌ఎలు తమ సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయం వద్ద చేస్తున్న ధర్నా శుక్రవారం 2వ రోజుకు చేరుకుంది. కార్యక్రమంలో అధ్యక్షులు ఎం.లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు ఎం.ప్రశాంత్ కుమార్, సెక్రటరీ ఎల్.విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు. **రావులపాలెం:** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్‌ఎల నిరసనకు విఆర్‌ఒలు మద్దతు తెలిపారు. డివిజనల్ అధ్యక్షుడు ఎస్.ఆంజనేయులు, కార్య దర్శి బివి.సత్యనారాయణ, విఆర్‌ఎలు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం**: తహశీల్దార్ కార్యాలయం వద్ద విఆర్‌ఎల సంఘం మండల అధ్యక్షుడు ఉందుర్తి అంజల రావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఆందోళనకు సహకార సొసైటీ ఉద్యోగులు సంపూర్ణ మద్దతు తెలిపారు. విఆర్‌ఎల సంఘం మండల ప్రధాన కార్యదర్శి జల్లి రాంజీ, విఆర్‌ఎలు రవణం రాజారావు, నేదునూరి పట్టాభి రామయ్య తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** తహశీల్దార్ కార్యాలయం ఎదుట మండల విఆర్‌ఎ సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు పలివెల నాగేశ్వరరావు, ఎ.శివప్రసాద్, కార్యదర్శి సాకా శ్రీనివాస్ మాట్లాడారు. ఉపాధ్యక్షులు ఎ.శివప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు :** విఆర్‌ఎల సమస్యలపై మండల విఆర్‌ఎల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు తాతపూడి ఇసాక్ భావనగిరి ఏసు, కార్యదర్శి కాంతేటి శివరామారావు మాట్లాడారు. సలహాదారు గూనపల్లి నాగేశ్వరరావు, కోశాధికారి వై.జీవరత్నం, తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** తహశీల్దార్ కార్యాలయం ఎదుట కొనసాగించిన నిరసనలో విఆర్‌ఎల మండల శాఖ అధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పలగుప్తంలో విఆర్‌ఎలకు సహకార ఉద్యోగుల మద్దతు



రావులపాలెంలో విఆర్‌ఎల నిరసన దీక్షకు విఆర్‌ఒల మద్దతు



ఎంపిడిఒ భానూజీని సన్మానిస్తున్న సిబ్బంది తదితరులు

కపిలేశ్వరపురం ఎంపిడిఒగా భానూజీ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం ఎంపిడిఒగా హెచ్.భానూజీ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈయన అనకాపల్లి రావికమతం డిప్యూటీ ఎంపిడిఒగా పనిచేస్తూ ఉదోన్నతి పై కపిలేశ్వరపురం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను ఇన్‌ఛార్జి ఎంపిడిఒ జి.రాజేంద్రప్రసాద్, ఇఒపిఆర్‌డి ఆర్.మోహన్, కార్యాలయ ఉద్యోగులు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన ఎంపిడిఒ భానూజీ మాట్లాడుతూ మండలంలోని సమస్యల పరిష్కారానికి, మండల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - మండపేట

తాపేశ్వరం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి.తాపేశ్వరం ఫీడర్, 11 కెవి.వెలగతోడు ఫీడర్‌లో పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్‌కో రామచంద్రపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రత్నాలరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాపేశ్వరం, ఇప్పన్నపాడు, వెలగతోడు, మెర్నిపాడు గ్రామాల్లో ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. **ముమ్మిడివరం**: మండల విద్యుత్ సబ్ స్టేషన్ 33/11కెవి పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్లు అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేరాలు ఘోరాలు

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి జైలు

ప్రజాశక్తి - పెరవలి

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక వ్యక్తికి 3 రోజుల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. పెరవలి సెంటర్‌లో వాహన తనిఖీలు చేపట్టామన్నారు. పెనుమంట్ర మండలం భట్లమగుటూరుకు చెందిన మహేశ్వరబాబు లక్ష్మీనారాయణ మద్యం సేవించి బైకు నడుపుతున్నట్లు గుర్తించామన్నారు. కేసు నమోదు చేసి తణుకు కోర్టులో హాజరుపరిచామన్నారు. నిందితునికి న్యాయమూర్తి మూడు రోజులు జైలు విధించారనారు.కాకరపర్రు గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి నుంచి రూ.2,280 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - రౌతులపూడి

సారాను తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. రౌతులపూడి-బంగారేపేట రహదారి మధ్యలో శుక్రవారం ఎస్ఐ వెంకటేశ్వరరావు వాహన తనిఖీలు చేపట్టారు. ఎస్.పైడిపాల గ్రామంలో నివాసం ఉంటున్న కుర్ర శివప్రసాద్‌రెడ్డి అనే వ్యక్తి 30 లీటర్ల నాటు సారాను తరలిస్తూ పోలీసులకు చిక్కాడు. నిందితుని అదుపులో తీసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చామని ఎస్ఐ తెలిపారు.

పురుగు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రౌతులపూడి

కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తాళలేక రౌతులపూడి చెందిన ఇటంశెట్టి వెంకట సత్యనారాయణ(40) పురుగుల మందు తాగి గురువారం ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే కుటుంబ సభ్యులు అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కాకినాడ జిజిహెచ్‌కు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో గురువారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఎస్ఐ వెంకటేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

హామీలను నెరవేర్చాలని డిమాండ్

ప్రజాశక్తి - మామిడికుదురు

ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగుల భవిష్యత్తు సభపోస్టర్ ను మామిడి కుదురులో ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఉద్యోగులుగా నమ్ముకున్న తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని నినాదాలు చేశారు. జీతాలు పెంపుదల, హెచ్.ఆర్.పాలసీ అమలు వంటి వాటిపై తక్షణమే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. అక్టోబర్ 12న విజయవాడలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో దశాబ్ద ఐక్యత భవిష్యత్తు పోరాట నిరసన సభ జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నైనాల రాజేంద్రప్రసాద్, వై.మధు, బత్తుల శ్రీనివాసరావు నాసర్ మెహెది, మణికుమార్ మరియు మహిళలు ఉద్యోగులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం:** సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన కోరికలు తీర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు.ఎం ఆర్ సి భవనం వద్ద శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉద్యోగులు ప్ల కార్డులతో నిరసన తెలిపారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా దశల వారి ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఆందోళనలో సర్వ శిక్ష ఉద్యోగులు ఎన్.గంగాధర్, ఎ.అశోక్ బాబు, బి.జాన్ బాబు, ఎం.లలిత, కె. వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, వి.వనజాక్షి, ఎ.శ్రీనివాసరావు, ఎం.లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటూ క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

విద్యార్థులు విద్యతో పాటూ క్రీడల్లోనూ రాణించాలని రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, మాజీ జడ్‌పిటిసి సభ్యుడుదేశంశెట్టి లక్ష్మీనారాయణ అన్నారు. గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల క్రీడాప్రాంగణంలో శుక్రవారం హెచ్‌ఎం జి.కనకదుర్గ ఆధ్వర్యంలో మండల స్థాయి ఎస్‌జిఎఫ్ అథ్లెటిక్స్, క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. వాలీబాల్ పోటీలను లక్ష్మీనారాయణ, వివిధ విభాగాల పోటీలను సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, ఎస్ఎంసి ఛైర్మన్ వాలా సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు ఆకేటి పెద్ద, మండల విద్యాశాఖ అధికారులు నూకల వీర శంకర్రావు, సత్తి సత్య కృష్ణ తదితరులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుత్తాల సుభాష్ చంద్రరావు, నాయకులు చప్పిడి వెంకటనాగేశ్వరరావు, సలాది నాగరాజు, యాళ్ళ సత్తిబాబు, అరిగెల నరేష్, హెచ్‌ఎంలు నూకల సత్యనారాయణ, మంచిగంటి వెంకట సుబ్బారావు,వ్యాయామ ఉపాధ్యా యులు గొలకోటి ఫణీంద్ర కుమార్, కామన మధుసూదనరావు, దూలం సరస్వతి, స్వాతి,ప్రసాద్, విజయ భాస్కర్,సీతాపతి తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముక్తేశ్వరం నందు జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ క్రీడల్లో నేదునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. క్రీడాకారులను, పిడి శివకుమార్‌ను నేదునూరు గ్రామ సర్పంచ్ గుమ్మడి ప్రసాద్, ఎంపిటిసి సభ్యులు కళ్ళేపల్లి సుబ్బరాజు తదితరులు అభినందించారు.

వాలంటీర్ టీచర్లకు శిక్షణ

ప్రజాశక్తి - అంబాజీపేట

అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ కార్యాలయము నందు శుక్రవారం వాలంటీర్ టీచర్ల శిక్షణా కార్యక్రమం ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. 46 మంది వాలంటీర్ టీచర్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించామని ఎంపిడిఒ బి.మమత తెలిపారు. గ్రామంలో కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా అధికారి జి.విజయభాస్కర్, ఎపిఒ ఎ.వెంకటకృష్ణ, ఎంపిటిసి సమాఖ్య ముత్తాబత్తుల ప్రశాంత్, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌పై అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకంపై గురువారం పలుచోట్ల అవగాహనా ర్యాలీలు నిర్వహించారు. వైద్యాధికారులు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొని మహిళలకు అవగాహన కల్పించారు.

అమలాపురం రూరల్: స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జనుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గానాల భారతి అధ్యక్షతన ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని మండల పరిధిలో బండారులంక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు డాక్టర్ గౌతమి, డాక్టర్ అమత, సిబ్బంది ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో మహిళలకు సుమారు 150 మందికి వైద్యపరీక్షలు చేసి మం దు లు అందజేశారు. ఎన్‌సిజి, బిపి, షుగర్, క్షయ, సికెల్ సేమియా వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. టిబి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ఎంపిటిసి సభ్యురాలు పోలిశెట్టి మంగాదేవి, గ్రామ కార్యదర్శి, డాక్టర్ రామానుజం, గంగన్నస్వామి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాలు కోసం ఏర్పాటు చేస్తున్న అవగాహన వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ ఛైర్మన్ ఈలి శ్రీనివాస్ పేర్కొన్నారు. మామిడికుదురు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. నగరం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ జాన్‌లెవీ తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** కపిలేశ్వరపురం సచివాలయం వద్ద నిర్వహించిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాసు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగర పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ పిఎన్ఎస్‌డి.రత్న కుమారి ఆధ్వర్యంలో స్త్రీల ప్రత్యేక శిబిరంలో వివిధ వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జె. మల్లికార్జునుడు తదితరులు, పాల్గొన్నారు. **రామచంద్రపురం:** ద్రాక్షారామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యధికారి డా. రత్నసుధ ,మండల అధికారి డాక్టర్ సందీప్ నాయుడు , సర్పంచ్ కొత్తపల్లి అరుణ, మెంబర్లు, హసన్ బాద సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** మహిళల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం అందరూ బాధ్యతగా భావించాలని కొత్తపేట ఎడిషనల్ డిఎంహెచ్ఒ ఎం.సుమలత అన్నారు. మండలంలోని సంధిపూడి, మోదుకూరులలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. మహిళల ఆరోగ్య రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నెల రోజుల పాటు నిర్వహిస్తున్న స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెదపళ్ల, చొప్పెల్ల పిహెచ్‌సి వైద్యాధికారులు డి.సాయికిషోర్, ఎన్.లక్ష్మీ స్నేహలత తెలిపారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత చంద్రు శ్రీనివాస్, సొసైటీ ఛైర్మన్ నల్లా వెంకన్న, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు సామగ్రి అందజేత

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మద్దిపర్రు మండల ప్రజా పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాలకు ఆత్రేయపురం ఐడిబిఐ బ్యాంకు మేనేజర్ వి.కుమార్ శుక్రవారం బ్యాం కు తరపున రూ.1.05 లక్షల విలువ చేసే ఆర్ఒ ప్లాంట్, బీరువాలు, టేబుల్స్, కుర్చీలు, విద్యార్థులకు అవస రమైన సామగ్రిని పాఠశాల ప్రధానో పాధ్యా యురాలు కె.పార్వతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు ఎమ్.చంద్రకళ, జి.నాగరాజు, కెవి.రావు, జి.నాగేశ్వరావు, ఎమ్. దేవ కుమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మిడ్డే మీల్స్ తనిఖీ

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట హైస్కూల్ లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకంను శుక్రవారం ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు ఆకస్మిక తనిఖీ చేశారు. భోజనం పదార్థాలు నాణ్యత పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులను భోజన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొద్ది సేపు విద్యార్థులకు భోజనం వడ్డించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, హైస్కూల్ హెచ్‌ఎం కె.సాయిరాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక వ్యవహారాలపై అవగాహన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు ఆర్థిక వ్యవహారాలపై అవగహన కలిగి ఉండాలని మహిళా స్వయం సహాయక సంఘాల ఎపిఎం రమణ పేర్కొన్నారు. మండలంలోని అనాతవరం పంచాయతీ పరిధిలోని విలేజ్ ఆర్గనైజర్ (విఒ)1 ఆధ్వర్యంలో శుక్రవారం మన డబ్బులు-మన లెక్కలు" యాప్ పై జరిగిన అవగాహనా సదస్సులో రమణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాల సభ్యులకు సంఘం ఆర్థిక విషయాలపైన అప్పులు, పొదుపుల వినియోగం పారదర్శకంగా జరిపేందుకు యాప్ లను వినియోగించుకోవాలని వివరించారు.అలాగే స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు ఉమెన్ పవర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా ఈ సౌకర్యం పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో సిసిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, విఒఎలు తదితరులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడల దోహదం

ప్రజాశక్తి - అంబాజీపేట

క్రీడలు మానసికొల్లాసానికి దోహదపడతాయని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర జలవనరుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. అంబాజీపేట హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి స్కూల్ కిమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. క్రీడా కారులను వారు పరిచయం చేసుకుంటూ చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత చూపించాలని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు అన్నారు. క్రీడలలో రాణించడం ద్వారా అత్యున్నత శిఖరాలు చేరుకోవచ్చని పిఎసిఎస్ సొసైటీ ఛైర్మన్ అరిగెల సూరిబాబు అన్నారు. ఓటమి- గెలుపు కు నాంది కావాలని మాచవరం సర్పంచ్ నాగాబత్తుల శాంతా కుమారి, సుబ్బారావు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ ఛైర్మన్ కొర్లపాటి వెంకటేశ్వరరావు (ఢిల్లీ), నాగాబత్తుల వెంకట సుబ్బారావు, ఎంఇఒలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, హైస్కూల్ హెచ్‌ఎం కె.సాయిరాం, కోచ్‌లు, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ వసూళ్లపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి -మండపేట

పురపాలక సంఘాలు బలోపేతానికి రెవెన్యూ వసూళ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని రాజమహేంద్రవరం మునిసిపల్ రీజినల్ డైరెక్టర్ సిహెచ్.నాగ నర్సింహారావు అన్నారు. మండపేట పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా లోని పది మునిసిపల్ కమిషనర్, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖచ్చితమైన ప్రణాళికలు సిద్ధం చేసుకొని మునిసిపల్ ఆస్తి పన్నులు, పాత బకాయిలు వసూలు చేయాలన్నారు. సెప్టెంబర్ నెలాఖరు నాటికి వంద శాతం పన్నులు వసూలు చేయాలన్నారు. అలాగే పట్టణ అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. సమావేశం లో మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి.రంగారావు, రామచంద్రపురం కమిషనర్ కెవిఆర్ఆర్. రాజు, అమలాపురం కమిషనర్ వి.నిర్మల్ కుమార్, ముమ్మిడివరం కమిషనర్ పి.రవి వర్మ, తుని మేనేజర్ కె. శంకర రావు, పిఠాపురం కమీషనర్ యన్. కనకారావు తదితరులు పలు అంశాలను వివరించారు. ఈ సమావేశంలో ఆయా పురపాలక సంఘాల రెవెన్యూ వసూళ్ళ, పథకాలకు సంబంధించిన సర్వేలపై సమీక్ష నిర్వహించారు.రెవెన్యూ వసూళ్ల పురోగతికి సూచనలు జారీ చేశారు. కార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్ భీమరాజు రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ ప్రవీణ్ పుట్టిన రోజు

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఆసుపత్రికి వెళ్లి డాక్టర్ ప్రవీణ్ ను దుశ్శాలు వాతో సత్కరించారు. ఆయనకు కేకు కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఏరియా ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్ ప్రవీణ్ విశేషంగా కషి చేస్తున్నారని ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు గొల్లపల్లి కృష్ణ, కడియాల రాఘవన్, చందమామ వాసు, కంచుమర్తి బాబురావు, శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రజనీ నియామకం పట్ల పలువురి హర్షం

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్, మోనటరింగ్ కమిటీకి తొలి మహిళా సభ్యురాలుగా అమలాపురం మండలం భట్నవిల్లి గ్రామానికి చెందిన మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ పుణ్య మంతుల రజనీని కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్‌కుమార్ నియమించారు.ఈ నియామకంపై గ్రామ పంచాయతీ నుంచి సమాచారం అందినట్లు శుక్రవారం రజని ఒక ప్రకటనలో తెలిపారు. మాతా రమా బాయి అంబేద్కర్ మహిళా సంఘ సభ్యులకు, శ్రేయోభిలాషులకు, అంబేద్కర్ వాదులకు ధన్యవాదాలు తెలియజేశారు. రజనీ నియామకంపై పలువురు హర్షం వ్యక్తంచేశారు.

ఘనంగా భీమన్న జయంతి

ప్రజాశక్తి - మండపేట

ద్వారపూడిలో మదర్ అసోసియేషన్ ఆఫ్ అవేర్నెస్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మహాకవి డాక్టర్ బోయి భీమన్న 111 వ జయంతి ఘనంగా నిర్వహించారు. కోనసీమ జిల్లా శాఖ అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో జరిగి ఈ కార్యక్రమం లో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పర్యావరణ విభాగం కో కన్వీనర్ చిలుకూరి శ్రీనివాస రావు, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు గండి స్వామి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు**: మహాకవి బోయి భీమన్న రచనలు ప్రజలలో చైతన్యం తెచ్చాయని గేయిల్ ఇన్స్ ట్యూట్ ఆఫ్ స్కిల్ మేనేజర్ ఎ.సురేష్ పేర్కొన్నారు మామిడికుదురులో భీమన్న మానవ వనరుల కేంద్ర ప్రాంగణంలో ఉన్న భీమన్న విగ్రహానికి వె.సురేష్, గంటి చంద్రశేఖర్, పెద్దిరాజు పూలమాల వేసి నివాళులుఅర్పించారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - అయినవిల్లి

అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని శుక్రవారం అనపర్తికి చెందిన ఎల్‌వివిఎస్.సత్యనారాయణరాజు, కుటుంబ సభ్యులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం విఘ్నేశ్వర స్వామి నిత్యాన్నదాన నిధికి రూ.10,111 విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఇఒ తెలిపారు. వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి, శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు.

అగ్గి తెగులు నివారణకు చర్యలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

వరి చేలలో అగ్గితెగులు విస్తరిస్తోందని, దీనిని నివారణ మార్గాలు వ్యవసాయ అధికారి మణిదీప్ రైతులకు తెలియజేశారు. ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు కారణం వల్ల తెగుళ్ల అంతగా ప్రభలే అవకాశం లేదని, అయితే తెగుళ్ల చూపనప్పుడు అవసరం మేరకు మాత్రమే పురుగు మందులు పిచికారీ చేయాలని రైతులకు తెలియజేశారు. జాగ్రత్తలతో వరి చేలలో ఆశించే తెగుళ్లను నివారించవచ్చన్నారు.

CHANGE OF NAME

I, GEESALA VIJAYA BHASKARA RAO, S/o. Kameswara Rao, R/o. Door No. 10-7-33/1, Kopella vari Street, Ramarao Peta, Kakinada Urban, Kakinada District, Andhra Pradesh - 533004. I have changed my name from **GEESALA BHASKARA RAO** (Old Name) to **GEESALA VIJAYA BHASKARA RAO** (New Name). This is for all Records.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, ఏలేశ్వరం మండలం, ఏలేశ్వరం గ్రామ కాపురస్తురాలు చిట్టిమోజు లక్ష్మి, W/o. రాజు (లేటు) నా పేరున ప్రత్తిపాడు రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెంబర్ 944/1997 గా రిజిస్టర్ కాబడిన డోర్ నెంబర్ 12-184 గా 177 గల పెంకుటింటికి చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్లు ది. 20-08-2025 తేదీన గవర్నమెంటు జూనియర్ కళాశాల వద్ద గల మా ఇంటి నుండి బాలాజీ చౌక్ సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం తీసుకుని వెళ్ళగా పోయినవి. దొరికినవారు ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

చిట్టిమోజు లక్ష్మి
W/o. రాజు, డో.నెం. 12-184
ఏలేశ్వరం - 533429, కాకినాడ జిల్లా
సెల్: 9963739392

రాజ్ ఆయిల్స్

నీటి ప్రభావిత ఎండు కొబ్బరి స్టాక్ కోసం ఈ-వేలం 1146 బ్యాగులు & 57300 కిలోలు

నీటి ప్రభావిత ఎండు కొబ్బరి స్టాక్ కోసం ఈ-వేలం కోసం ఆసక్తిగల కొనుగోలుదారుల నుండి ఈ-వేలం ఫారమ్‌లను ఆహ్వానిస్తున్నారు - 1146 బ్యాగులు & 57300 కిలోలు ఉన్న చోట & ఫిర్యాదు లేని ప్రాతిపదికన మెస్సర్స్ రాజ్ ఆయిల్స్, 9-4, బేతాల స్వామి ఆలయం సమీపంలో, మాచవరం, కోనసీమ, ఎ . పి- 53324 .సి వి సి మార్గదర్శకాల ప్రకారం దాని అన్ని ప్రభావాలతో ఫిర్యాదు లేని ప్రాతిపదికన. 25-09-2029, మధ్యాహ్నం 2.15 గంటలకు జరగనున్న పైన పేర్కొన్న ఈ-వేలంలో పాల్గొనడానికి శ్రీ కె. నాగేంద్రతో 9949666613 వద్ద ముందస్తు అపాయింట్‌మెంట్ తర్వాత 21 నుండి 27వ తేదీ వరకు (రెండూ కలుపుకొని) ఆఫర్ చేయబడిన మెటీరియల్‌ను తనిఖీ చేయవచ్చు.

దయచేసి ఇండియన్ సాల్వేజ్ సెటిలర్‌ను 919636548111 నంబర్‌లో సంప్రదించండి.

నీటి ప్రభావిత ఎండు కొబ్బరి స్టాక్ కోసం ఈ-వేలం నోటీసు

నీటి ప్రభావిత ఎండు కొబ్బరి స్టాక్ కోసం ఈ-వేలం - 1146 బ్యాగులు & 57300 కిలోలు

నీటి ప్రభావిత ఎండు కొబ్బరి స్టాక్ కోసం ఈ-వేలం కోసం ఆసక్తిగల కొనుగోలుదారుల నుండి ఈ-వేలం ఫారమ్‌లను ఆహ్వానిస్తున్నారు. 1146 బ్యాగులు & 57300 కిలోలు M/s. నందన్ ట్రేడింగ్ కో., కొబ్బరి & కొబ్బరికాయల వ్యాపారులు & కమిషన్ ఏజెంట్, టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ దగ్గర, అంబాజీపేట, ఈ.జి.డి.టి., ఎ.పి., సివిసి మార్గదర్శకాల ప్రకారం అన్ని ప్రభావాలతో ఫిర్యాదు లేని ప్రాతిపదికన ఉన్న చోట ఉన్న విధంగానే ఉంది. 29-09-2025, మధ్యాహ్నం 2:15 గంటలకు జరగనున్న పైన పేర్కొన్న ఈ-వేలంలో పాల్గొనడానికి శ్రీ ఎ. సత్య సుబ్బారావుతో ముందస్తు నియామకం తర్వాత, 21 నుండి 27వ తేదీ వరకు (రెండూ కలుపుకొని) ఆఫర్ చేయబడిన మెటీరియల్‌ను తనిఖీ చేయవచ్చు.

దయచేసి ఇండియన్ సాల్వేజ్ సెటిలర్‌ను 919636548111 నంబర్‌లో సంప్రదించండి.

RAJ OILS

E-Auction for Water Affected Copra Stock - 1146 Bags & 57300 Kg

E-Auction Forms are invites from interested Buyers for the E-Auction for Water Affected Copra Stock - 1146 Bags & 57300 Kg on as is where is & No complaind basis belonging to M/s. Raj Oils, 9-4, Near Bethala Swamy Temple, Machavaram, Konaseema, A.P - 53324 As is where is basis no complained basis with all its deffects as per CVC Guidelines.

The offered material can be inspected between 21 to 27th (both inclusive) after the Prior Appointment with Mr. K.Nagendra, at 9949666613 for participating in above E-Auction to be held on 25-09-2029, 2.15 PM.

Please Contact Indian Salvage Settler at 919636548111

E-AUCTION NOTICE

E-Auction for Water Affected Copra Stock - 1146 Bags & 57300 Kg

E-Auction Forms are invites from interested Buyers for the E-Auction for Water Affected Copra Stock - 1146 Bags & 57300 Kg on as is where is & No complaind basis belonging to M/s. Nandan Trading Co., Copra & Coconut Merchants & Commission Agent, Near Telephone Exchange, Ambajipeta, E.G.Dt., A.P., As is where is basis no complained basis with all its deffects as per CVC Guidelines.

The offered material can be inspected between 21 to 27th (both inclusive) after the Prior Appointment with Mr. A.Satya Subba Rao at 9440103409 for participating in above E-Auction to be held on 29-09-2025, 2.15 PM.

Please Contact Indian Salvage Settler at 919636548111

ప్రకటన

తేలి అరుణ్‌కుమార్, S/o. తేలి సత్తిరాజు, కరణంగారి వీధి, 1వ అడ్డ వీధి, సాంబశివరావుపేట, రాజమండ్రి, తూ॥గో॥ జిల్లాలో నివసిస్తున్న నాకు రాజమండ్రి కరణంగారి వీధి, సాంబశివరావు గారి పేట, 1వ అడ్డ వీధిలో డో.నెం. 20-16-23/1, **దస్తావేజు నెం. 479/1969** నెంబరు గల ఆస్తి ఉమ్మడి ఆస్తి అయి ఉన్నది. సదరు ఆస్తిలో నాకు సగభాగం ఉన్నది. సదరు ఆస్తి నాకు తెలియకుండా మా అన్నగారు అయిన తేలి మల్లేశ్వరరావు ఇతరులకు అమ్మజూపుతున్నట్లుగా నాకు తెలియ వచ్చినది. ఇందు మూలంగా యావన్మందికి తెలియ జేయునది ఏమనగా, సదరు ఆస్తి నాకు తెలియకుండా ఎవరైన కొనుగోలు మరియు తనఖాలు చేసిన నష్టపోవుదురు మరియు నేను తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ కేసులకు బాధ్యులగుదురు అని ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

<u>షెడ్యూలు:</u> తూ॥గో॥జిల్లా, రాజమండ్రి, సాంబశివరావుపేట, 1వ అడ్డవీధి, డో.నెం. 20-16-23/1, దస్తావేజు నెం. 479/1969, Dt. 9-2-1969, రాజమండ్రి సబ్‌రిజిస్ట్రర్ గారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన చ॥గ॥ 79-6-00, చ॥మీ॥ 66-61.

తేలి అరుణ్‌కుమార్
రాజమండ్రి 20-9-25 — రాజమండ్రి సెల్:9030286196

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, కాకినాడ

M.V.O.P. No. 52/2025

Between:
ఉరిగిటి సూర్య నాగమణి, వగైరాలు -పిటిషనర్స్
AND
గుబ్బల రాంబాబు, వగైరాలు -రెస్పాండెంట్స్

R-2: వై.సుజాత, W/o. వై.పల్లయ్య, వయస్సు 40 సం॥లు, డో.నెం. 22-11, కుమ్మర వీధి, వేట్లపాలెం గ్రామం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా.
(మోటార్ సైకిల్ యజమాని బేరింగ్ నెం. AP 05 DK 0134)

పై నెంబర్ పిటిషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా సమన్లు పంపినప్పటికి తీసుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు సమన్లు అమలు నిమిత్తం **ది. 03-10-2025వ తేదీన వాయిదా అయి ఉన్నది. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియ జేయగలరు. లేనిచో మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(By Court Order)
K.V.BHADRA RAO
K.SRIVANI
K.S.CHANDRA RAO
Advocates, Kakinada
Cell: 9440177063

IN THE COURT OF THE HONBLE SENIOR CIVIL JUDG AT PITHAPURAM I.A.No 423/2023. in O.S.No. 318/2017

Between:-
Komakula Ramalakshmi **-Petitioner / Plaintiff**
and
Bandarau Sathiveerraju and other's **Respondents/Defendants**
To
R19) Katta Krishna Kumari w/o Katta Nageswaras and Dlo Udatha Satyanarayana, Aged 42 years Rlo Rajamahedaravaram

పై నెంబరు పిటిషనులో 19వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం I.A. No. 423/2023. in O.S.No. 318/2017,లో ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.06-10-2025** సం॥తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Pasupuleti S.V.S.Bhushanam
Advocate,Kakinada
Cell.9948271983

IN THE COURT OF THE III ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA O.S. No.65/2024

Between:
Inuganti Rangababu ...Plaintiff
and
Konada Dhanalakshmi & others ...Defendants

To: Defendants:
1: Konada Dhanalakshmi, W/o. Ravi Shankar, Emplyee, D.No.70-170, Raveendra Nagar, Kakinada.
2: Manthena Annapurna, W/o. Ramaraju, Business, D.No.3-75, Gajjanapudi Village, Prathipadu Mandal, Prathipadu.
4: Manthena Sahit Varma, S/o. (Late) Mathena Satya Venkata Suryanarayana Raju, Business, D.No.3-75, Gajjanapudi Village, Prathipadu Mandal, Prathipadu.

పై నెంబరు దావాలో 1, 2, 4వ ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. **22-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

IN THE COURT OF THE III ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA I.A.No.146/2024, I.A.No.145/2024 in O.S. No.65/2024

Between:
Inuganti Rangababu ...Petitioner/Plaintiff
and
Konada Dhanalakshmi & others ...Respondents/Defendants

To: Respondents:
R1: Konada Dhanalakshmi, W/o. Ravi Shankar, Emplyee, D.No.70-170, Raveendra Nagar, Kakinada.
R2: Manthena Annapurna, W/o. Ramaraju, Business, D.No.3-75, Gajjanapudi Village, Prathipadu Mandal, Prathipadu.
R4: Manthena Sahit Varma, S/o. (Late) Mathena Satya Venkata Suryanarayana Raju, Business, D.No.3-75, Gajjanapudi Village, Prathipadu Mandal, Prathipadu.

పై నెంబరు పిటిషన్స్‌లో I.A.No.146/2024, I.A.No.145/2024లలో 1, 2, 4వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. **22-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్స్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

IN THE COURT OF THE HONBLE SENIOR CIVIL JUDG AT PITHAPURAM I.A.No 423/2023. in O.S.No. 318/2017

Between:-
Komakula Ramalakshmi **-Petitioner / Plaintiff**
and
Bandarau Sathiveerraju and other's **Respondents/Defendants**
To
R19) Katta Krishna Kumari w/o Katta Nageswaras and Dlo Udatha Satyanarayana, Aged 42 years Rlo Rajamahedaravaram

పై నెంబరు పిటిషనులో 19వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం I.A. No. 423/2023. in O.S.No. 318/2017,లో ఎన్నిసార్లు నోటీసులు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.06-10-2025** సం॥తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Pasupuleti S.V.S.Bhushanam
Advocate,Kakinada
Cell.9948271983

IN THE COURT OF THE III ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA I.A.No.669/2024, I.A.No.670/2024 in O.S. No.65/2024

Between:
Inuganti Rangababu ...Petitioner/Plaintiff
and
Konada Dhanalakshmi & others ...Respondents/Defendants

To: Respondents:
R1: Konada Dhanalakshmi, W/o. Ravi Shankar, Emplyee, D.No.70-170, Raveendra Nagar, Kakinada.
R2: Manthena Annapurna, W/o. Ramaraju, Business, D.No.3-75, Gajjanapudi Village, Prathipadu Mandal, Prathipadu.
R4: Manthena Sahit Varma, S/o. (Late) Mathena Satya Venkata Suryanarayana Raju, Business, D.No.3-75, Gajjanapudi Village, Prathipadu Mandal, Prathipadu.
R8: Kolati Rajasekhar, S/o. Bhairava Swamy, D.No.70-17-26/9, RTO Office Road, Sasikanth Nagar, Kakinada.

పై నెంబరు పిటిషన్స్‌లో I.A.No.670/2024, I.A.No. 669/2024లలో 1, 2, 4, 8వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. **22-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్స్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.లక్ష్మాజీరావు (వేణు)
అడ్వకేట్, డో.నెం.6-1-9/1, దూసర్లపూడివారి వీధి, కాకినాడ, సెల్: 9866211196

పేరు మార్పు ప్రకటన

కాకినాడ రాగంపేట 18-13-31/సి నెంబర్ గల ఇంటిలో నివసిస్తున్న మందపల్లి సూర్యప్రకాష్ లక్ష్మీనారాయణమ్మ ల కుమారుడు **మందపల్లి బాబు** పేరును **మందపల్లి నవదీప్** గా మార్చుకోవడం జరుగుతుంది.

మందపల్లి నవదీప్
డోర్ నెంబర్ 18-13-31/సి
రాగంపేట, కాకినాడ, కాకినాడ జిల్లా
సెల్: 9573254874

దస్తావేజులు పడిపోయినవి

అనకాపల్లి జిల్లా, నాతవరం మండలం, నాతవరం గ్రామ కాపురస్తులు అయిన కోళ్ళ పెద్దబ్బాయి అనే పోతురాజు, తండ్రి: చిట్టబ్బాయి అనే సూర్యనారాయణ, రౌతులపూడిలో ఉన్న భూమి తాలూకా దస్తావేజు నెం. 701/2010 మరియు 1166/2003 నంబరు గల ఒరిజినల్ దస్తావేజులు ఇంటి నుండి రౌతులపూడి మెయిన్‌రోడ్డుకి జిరాక్స్ నిమిత్తం బైక్‌పై వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఇవి ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

కోళ్ళ పెద్దబ్బాయి అనే పోతురాజు
నాతవరం గ్రామం, నాతవరం మండలం,
అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్
సెల్: 9652409176

పుట్టినతేదీ ధ్రువీకరణ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నేను పెందుర్తి కమలాక్షి అలియాస్ కోయ కమలాక్షి, తండ్రి: పెందుర్తి సూర్యారావు, లేటు తల్లి పెందుర్తి పాపాయమ్మ, లేటు, ఇంటి నెం. 1-30, వెంకటాయపాలెం, గోపాలపురం మండలం, లోగడ పశ్చిమగోదావరి జిల్లా, ఇప్పుడు తూర్పుగోదావరి జిల్లాకు చెందినదంపతులకు ది. 06-03-1960వ సం॥ములో 3వ సంతానం కుమార్తెగా జన్మించి ఉన్నాను. ఈ తేదీ నా యొక్క స్కూల్ స్టడీ సర్టిఫికెట్ ననుసరించి ధ్రువీకరించబడినది. ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్న నేటి నుండి 7 రోజుల లోపుగా కొవ్వూరు ఆర్డీవో, గోపాలపురం తహశీల్దారు, వెంకటాయపాలెం గ్రామపంచాయతీకి గాని తెలియజేయగలరు.

పెందుర్తి కమలాక్షి అలియాస్ కోయ కమలాక్షి
C/o. పెందుర్తి సత్యన్నారాయణ
డోర్ నెం. 1-30, వెంకటాయపాలెం గ్రామం
గోపాలపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 9110785150, 9440886010


దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, వాకలపూడి గ్రామం, శ్రీనివాస నగర్, డోరు నెం. 4-107/5ఎ రు కాపురస్తులు కోడి అంజనీకుమార్ గారి భార్య **కోడి నాగలక్ష్మి రాజమణి** గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా యొక్క ఆస్తికి సంబంధించి ది. 13-06-2019 తేదీన కాకినాడ కాపురస్తులు కాకి త్రివేణి గారి వద్ద నుండి కొనుగోలు చేసిన క్రయ దస్తావేజు నెం. 2238/2019 (SRO, సర్పవరం) కు సంబంధించిన లింకు దస్తావేజు **ది. 18-09-2014 తేదీ గల దస్తావేజు నెం. 4320/2014** (SRO, సర్పవరం) ను ది. 01-9-2025వ తేదీన జిరాక్స్ నిమిత్తం మా ఇంటి నుండి సర్పవరం సెంటరులో గల జిరాక్సు షాపునకు తీసుకొని వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున పైన ఉదహరించిన లింకు దస్తావేజు ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

కోడి నాగలక్ష్మి
W/o. అంజనీకుమార్, డో.నెం. 4-107/5ఎ
శ్రీనివాస నగర్, వాకలపూడి గ్రామం
కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా
సెల్: 9603857754

పత్రికా ప్రకటన



కీ॥శే॥ నెల్లి రాముడు (లేటు)

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం, ఎన్.కొత్తపల్లి గ్రామపంచాయతీ, గరువుపేట, డో.నెం. 6-42 కాపురస్తులు నెల్లి రాముడు, S/o. పల్లయ్య గారి కుమారుడు నెల్లి రాజ్‌కుమార్ ఇచ్చిన పత్రికా ప్రకటన.

నా తండ్రి **నెల్లి రాముడు గారు** ఎన్.కొత్తపల్లి పంచాయతీ, గరువుపేట గ్రామంలో మా ఇంటి వద్ద 31-10-2022 సం॥రంలో మరణించారు. వీరి మరణం ఎన్.కొత్తపల్లి గ్రామపంచాయతీ నందు నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల పది రోజులలో తెలియజేయగలరు.

ఇట్లు: **నెల్లి రాజ్‌కుమార్**
S/o. నెల్లి రాముడు (లేటు), డోర్ నెం.6-42,
ఎన్.కొత్తపల్లి, గరువుపేట గ్రామం,
ఉప్పలగుప్తం మండలం, సెల్: 9640356759

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

<u>E.P. No. 92/2016</u>, <u>O.S. No. 124/2014</u>

<u>Between:</u>
అరిగెల వీర వెంకట ప్రసాద్ ...DHr
మరియు
చిక్కం కృష్ణవేణి ...JDr

<u>వేలం ప్రకటన</u>

ఈ నెంబరు పై దావా డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో గల ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్తిని **ది. 06-10-2025 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** నుండి పై కోర్టులో వేలం వేయుదురు. కావున సదరు వేలం పాటలో పాల్గొనదలచినవారు DHr గారి అడ్వకేటు గార్ని గాని, శ్రీ కోర్టు వారి అమీనా గార్ని గాని సంప్రదించి వేలం పాట షరతులు తెలుసుకోగలరు.

<u>వేలం ఆస్తి వివరం</u>

తూ॥గో॥జిల్లా (ప్రస్తుతం డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఉప్పలగుప్తం మండలం, అమలాపురం SRO లో చేరిన నంగవరం గ్రామపంచాయతీ మరియు సదరు గ్రామంలో గల రి.స. నెం. 3/1 (ప్రస్తుతం 3/1బి)లో పూరా య. 3.38 ట్లులో పడమర వైపు య. 0.55 ట్లులో పడమర వైపు య. 0.15 ట్లు జిరాయితీ మెర్క భూమికి హద్దులు.

తూర్పు: యాళ్ళ దొరబాబు గార్కి ది. 30-4-2005 న క్రయపర్చిన భూమి. **దక్షిణం:** ఇరిగేషన్ బోది. **పడమర:** నాగిరెడ్డి దుర్గారావు గారి భూమి. **ఉత్తరం:** గుర్లింక వీరాస్వామి గారి భూమి. ఈ పై హద్దుల మధ్య గల య. 0.15 ట్లు జిరాయితీ భూమి, ఫలవృక్షములు మరియు ఈజిమెంటు హక్కులు సర్వం సహా.

<u>DHr గారి కిమ్మత్తు: రూ. 52,500/-</u>

G.S.NAIDU
Advocate, Amalapuram
Cell: 9440925462, 9110557866